
సీరియల్ కథ

# వసంతం వచ్చింది!!



★

* రచన : "శ్రీ కేశ్" *

(గతసంచిక తరువాయి)

'అబ్బే, అదేముందండీ.'

'ఆ కూచో' అని దశరథరావు కూర్చుంటు 'వసంత్ నీవు ఇక్కడ ఏమి చేస్తున్నావు' అని అడిగాడు.

'ప్రస్తుతం ఏమిలేదండి.'

అంటే నిరుద్యోగివా, మరి ఎక్కడుంటున్నావు?

'మా ఫ్రెండ్ ఉన్నాడండీ.'

'ప్రస్తుతం నీవు ఉద్యోగానికి తిరుగుతున్నావన్నమాట.'

'అవునండి' వినయంగ అన్నాడు వసంత్.

'సరే, కేరళాలో నా ఫ్రెండు ఒకడున్నాడు. వాడు మన వాడే. అక్కడ ఒక కంపెని పెట్టబోతున్నాడు. ప్రస్తుతం అతను హైదరాబాదులో ఉంటాడు. అతనే హైద్రాబాదులో ఒక కంపెని కొన్నాడు. అతనికి సమర్థుడైన మేనేజర్ కావాలట. కాని ప్రస్తుతం అది లాకప్‌లో ఉంది. ఇంకో రెండు నెలలు పడుతుంది. అంతవరకు ఆగగలవా లేక అంతవరకు ఏదో చిన్న ఉద్యోగం చేస్తావా.'

'మీ అభిమానానికి కృతజ్ఞున్ని. కాని ప్రస్తుతం ఏదో ఒకటి చూసుకోవాలని ఉందండి.'

'సరే నీ ఇష్టప్రకారమూ అయితే ఈ కొన్నిరోజులు మా అమ్మాయికి సంగీతం నేర్పగలవా? నీకు సంగీతం ఎలా వస్తుందని .. అది నాకెలా తెలుసని అడుగొచ్చు కాని నీ సర్టిఫికెట్స్‌లో డిప్లొమా సర్టిఫికెట్ ఉంది ఆ సర్టిఫికెట్ ఎందుకు చూసానని నీవు అడుగొచ్చు. అది మా ఉద్యోగ ధర్మం. మా బ్యాగ్ మారిపోయి మీ బ్యాగ్ రావడంవల్ల మా రిప్రెజెంటేటివ్ తెలివితక్కువవల్ల పోగొట్టుకున్న అగ్రిమెంటుఫారమ్స్ ఎలా సంపాదించాలి అంటే మా బ్యాగ్ మీదగ్గర ఉందనుకున్నాను. అందుకొరకు నా అడ్రస్ కొరకు ని బ్యాగ్‌లో వెదుకగా నీ సర్టిసికెట్స్ చూసాను, అంతే'....ఆ ఇప్పుడు చెప్పు, నీవు మా అమ్మాయికి సంగీతం నేర్పగలవా. మాఅమ్మాయికి సంగీతం నేర్పించాలని నాకు చాల ఇష్టంగా ఉంది. స్వయంగా నేను సంగీతంలో కొంత ప్రవేశం ఉన్నవాన్ని. అంతేగాక నీకు ఉద్యోగం కావాలి. మా అమ్మాయికి సంగీతం రావాలి. ఏమంటావ్.'

'మీరు నిజంగా....'

'దైవ స్వరూపులు అని అంటావు కాని అదినిజం కాదు పాతడైలాగులు చెపుతూ మిమ్మలను బోరు కొట్టించాలని లేదు. అయినా మీరు ఇదుగో ఈ కాఫీ త్రాగండి. త్రాగి ఏవిషయమో ఏనిర్ణయం తీసుకున్నారో తెలుపండి' అంటూ అప్పుడే కాఫీలతో వచ్చినపల్లవినిచూస్తూ 'అమ్మా, నీకు సంగీతం నేర్పిస్తాను. ఇదుగో ఇతనే మీ పంతులుగారు. గడువు రెండునెలలుమాత్రమే. సంగీతం కొంతైన నేర్పాలి' అంటూ టైము చూసుకొని 'ఆ వసంత్, నాకు క్లబ్‌కు టైము అవుతుంది. సారీ, నేను వెల్తాను. నీవుమాత్రం భోజనంచేసి గుడ్డలు ఆరినవెంటనే వెళ్ళగలవు. ప్రస్తుతం నీకు జీతంగా రు. 400 లు ఇస్తున్నాను.

'సార్.'

'ఒ. కే, ఐదువందలిస్తాను. మరోమాట వద్దు. మీ పొగడ్తలు వద్దు. నేను వెల్తున్నా. అమ్మాయ్ వారికి భోంజేపించి వెళ్ళనియ్యి అంటూ పైపును పీలుస్తూ వెళ్ళిపోయాడు దశరథరావు;

వసంత్ కృతజ్ఞతలు నిండినకళ్ళతో ఆపె చూస్తున్నాడు.

అతను అలా చూస్తుంటే, అతని కళ్ళవైపుచూస్తు ఆతని కళ్ళల్లో తిరిగిన కన్నీళ్ళనుచూస్తూ, 'ఏంటండి, వసంత్‌గారు మీకళ్ళల్లో నీళ్ళు' అంటూ పల్లవి పిలిచింది.

'అబ్బే ఏం లేదండి, మీవంటి అమృతహృదయుల పరిచయంతో ఎంత ఆపుకుందామన్నా ఈ ఆనందబాష్పాలు ఆగుటలేదు' అంటూ కళ్ళనీళ్ళు తుడుచుకున్నాడు వసంత్.

'ఎందుకు ఇతనికి ఇంత ఆనందం? ఇతన్నిచూస్తుంటే, మాట్లాడుతుంటే ఎందుకిలా ఎన్నడూలేని పులకరింపు, పలకరింపు. తొందరగా మాలో కలిసిపోయి, ఎన్నాళ్ళో పరిచయం ఉన్నట్లు అనిపిస్తుందే. అతనినమస్కారంలో నా హృదయం లయతో కొట్టుకుంటుందెందుకు' అని ఆలోచిస్తూ ఎదో తెలియని ఊహలతో తేలుతుంది పల్లవి.

'వీరికి నాపై ఎందుకింత దయా. కేవలం ఆ బ్యాగు అందించినందుకా. ఈపల్లవి ఎంత చక్కగా మాట్లాడుతుంది, నవ్వుతుంది. బహుశ వీళ్ళు మెదిలే వాతావరణంలో వీరికి ఇలా మాట్లాడడం, తిరగడం సామాన్యమైన విషయమోమో. మన తెలుగుదేశం ఎంత వెనుకబడిపోయింది. ఒక స్త్రీతో ఒంటరిగా మాట్లాడితే చాలు. ఉప్పెనలా అపనిందలు వస్తవి. కాని ఇది వీరికి అందులో ఈ ఇంటిలో. ఒహ్ ఎంత చల్లనిమనసులు వీరివి. అమృతహృదయులు. ఈ పల్లవి సాన్నిధ్యంలో ఈ ఓడలలో ఏవో....ఏవో....' అని తలుస్తు వసంత్ ఉన్నాడు.

వీరిమధ్య నిశ్శబ్దాన్ని చేదిస్తు కమలమ్మ పిలుపుతో ఎవరికివారే ఉలిక్కిపడి మొదట పల్లవి లేచి తలవంచి



సడుస్తుంటే, ఆమెను వసంత్ అనుసరించాడు. మెట్లపై నుండి వారిరువురు వస్తుంటే....వారిద్దరి జంటనుచూస్తు కమలమ్మ ఎదో ఎదో ఆలోచిస్తుంది....

'హాల్లో వసంత్‌గారు.'

తన ప్రక్కగా ఆగిన కారువైపుచూస్తు చిరునవ్వుతో 'నమస్కారమండీ' అంటూ చేతులు జోడించాడు వసంత్.

'ఎక్కడికి పోతున్నారు. నేను డ్రాప్‌చేసిపోతాను రండి.'

'అట్టే మీకంత శ్రమ ఎందుకండి.'

'అదుగో ఈ పల్లవిమాట తోసేస్తున్నారు. నాకు బాధగా ఉంటుంది' కొంచెం మూతి ముడుచుకొని అంది పల్లవి.

'అబ్బే, అలాంటిదేది లేదండి' అంటూ బ్యాక్‌సీట్లో కూర్చోపోయాడు. కాని పల్లవి ఫ్రంట్‌డోరు తెరవడంతో సరే అని కూర్చున్నాడు. కారు కొంతదూరం వెళ్ళిన తదుపరి 'వసంత్‌గారు అలా పార్క్‌లోకిపోయి కొంత సేపు కూర్చుందామా' అంటూ పలకరించింది పల్లవి.

ఆమె పిలుపుకు ఉలిక్కిపడి 'సరేనండి' యని యాంత్రికంగా ఈమె పరపురుషుడితో ఇలా మాట్లాడుతుందేమిటి, అయినా వీళ్ళనాన్న చూస్తే....

చూస్తేఏం ఈ సొసైటీ అంతా ఇలాగె యుంటుంది. ఇంత చదివిన నేను ఇలా ఆలోచిస్తున్నానేంటి. అయినా ఆమెకులేని సిగ్గు నాకేంటి అని ఆలోచిస్తున్నాడు వసంత్.

'ఏమండి, పార్క్ వచ్చింది' అన్న పలుకులతో తేరుకుని ఆగి తన ఆలోచనలకు నవ్వుకుంటూనే ఆమెను అనుసరించాడు.

'వసంత్‌గారు ఇవ్వేళ నాకు భలేజోరుగా ఉందండి' అంది.

ఎకానిమిక్స్ మా లెక్చరర్‌కు సరిగ్గా చెప్పరాదు. అయిన అర్థం కాదు. ఆ పీరియడ్‌తో బోరెత్తి రోజూ ఇక్కడికి ఇలావచ్చి కూర్చుండి ఐస్‌క్రీమ్ తిని మనసు చల్లబడిన తదుపరి ఇంటికి వెళ్తాంటాను' అంటూ ఐస్‌క్రీం తింటుంది పల్లవి.

వసంత్ నిశ్శబ్దంగా ఏదో ఆలోచిస్తు తింటున్నాడు.

'మీకేలా అనిపిస్తుందండి.'

'బాగా అనిపిస్తుందండి.'

'మీరు ఏమి మాట్లాడడంలేదు' అంటూ ప్రశ్నించింది పల్లవి.

'అబ్బే, క్రొత్త వాతావరణం కాదండీ, ఈ పరిసరాలను పరిశీలిస్తు కూర్చున్నాను' అన్నాడు ఇబ్బందిగా.

'వసంత్‌గారు మీకు మీ ఆంధ్రలో ఎందుకుద్యోగం దొరకలేదండి.'

'ఊఁ....ఉత్తరం, దక్షిణంలో ఏదైన ఉంటేనే ఉద్యోగం దొరుకుతుంది. ఆ సర్టిఫికెట్లను చూసేవారెవ్వరండి.'

'ఒక్కడైన ఉంటే కదా.'

'అవుననుకోండి. కాని ఇక్కడ నా స్నేహితుడున్నాడు కదా. అతను ఏమైన సహాయం చేస్తాడో ఏమోనని. అయిన ఒకమనిషిపైకి అనేది, అయినా ఒకన్ని అణగద్రొక్కాలి, లేకుంటే ఎవరిదైన సహాయం కావాలి.'

'అవునండీ' అంటూ ఎటోచూస్తూ మాట్లాడడానికి ఏమాటలు లేక చివరకు మళ్ళీ ఇటుతిరిగి.___

'వసంత్‌గారు మీరు సంగీతం ఎలా నేర్చుకున్నారు.' అంటూ ప్రశ్నించింది పల్లవి.

'నేనొక మాటు మా కాలేజీ ఫంక్షన్‌లో ఒ స్వీయకవిత చదివాను. అది ఒక సంగీతవిద్వాంసుడు విని నన్ను పిలిచి నీ గాత్రం బాగుంది. నీవు సంగీతం నేర్చుకుంటే ఎంతో పైకొస్తావు. కళలు నేర్చుకున్నవానికి ఎన్నడైనా ఉపయోగపడుతుంది. నీవు నాదగ్గరికి రా. నేను నేర్పుతాను. నాకు ఒక కళాకారునిగా చేసాననేతృప్తి మిగులుతుంది అని అన్నాడు. సరేనని వెళ్ళాను. నేర్చుకున్నాను. అది ఇప్పుడు ఈవిధంగా సహాయపడుతుంది. నావంటి కళాకారునికి బ్రతుకుతెరువు తప్పక ఉంటుంది. కాని దానిని సరియైన విధంగా వాడుకుంటేనే ప్రయోజనంపొంది అతను ఒక స్వచ్ఛమైన కళాకారుడౌతాడు.

అతను మాట్లాడుతుంటే అతన్నే తదేకంగా చూస్తున్న పల్లని, మాటలు ఆపడంతో తేరుకుని, 'వసంత్‌గారు నిజంగా మిమ్మలను చూస్తుంటే ఏంటో.........' సరే పదండి వెళ్దాం. చాలా ప్రొద్దుపోయినట్లుంది అని అంది.

అంటు లేచింది పల్లవి. ఆమెను అనుసరించాడువసంత్.

'ఈ వసంత్ సమక్షంలో ఉన్న విషయాలన్ని చెప్పాలని అనిపిస్తుంది. ఎందుకు నేను ఇలా చెప్తుంటే అతను ఏమన్న అనుకుంటున్నాడా....అయిన ఇతను ఇంత తొందరలో ఇంత దగ్గరివాడని ఎందుకనిపిస్తుంది. ఎంత వినమ్రతతో ఉంటాడు. ఎంత వినయంగా మాట్లాడతాడు. ఇతనికి సుందర్‌కి ఎంత తేడా....నా మనసెందుకు ఇతనివైపు లాగుతుంది. ఇతని గురించి ఏమి తెలియదు ... అంతలోనే....'' అని ఆలోచిస్తూ సడన్ బ్రేక్ వేయగా వసంత్ త్రుళ్ళిపడి పల్లవిపై పడ్డాడు. తొందరగా తనను తాను సర్దుకొని 'సారీ' అని కొంచెం ఎడంగా జరిగాడు. అతని స్పర్శతో ఆమె పులకరించి ఏదో....ఏదేదో.... తియ్యని తలపుల్లో తేలుతుపోతుంది పల్లవి మనస్సు.

"గుడ్ ఈవినింగ్ సర్" అంటు వినయంగా చేతులు జోడించాడు వసంత్.

"గుడ్ ఈవినింగ్" అంటు రావు ప్రవేశించి సోఫాలో కూర్చున్నాడు.

"కూర్చో వసంత్" అంటు చేయిని జేబులోకి పోనిచ్చి పైకి ఒక నోట్లకట్టను తీసి "ఇదుగో ఫైవ్ హంద్రండ్ తీసుకో" అంటు వసంత్‌కు ఇచ్చాడు రావు.

"థాంక్స్అండీ" అంటు అందుకొని "మరి ట్యూషన్" అంటు కూర్చున్నాడు వసంత్.

"ట్యూషన్ రేపటినుండి మొదలుపెట్టు" అంటున్న సందర్భంలో ఫోను రావడంతో "ఎక్స్‌కూజ్ మి" అంటు ఫోన్ ఎత్తి "ఐ సీ. ఇప్పుడే వస్తున్నాను" అంటు గబగబ హాండ్‌స్టిక్ అందుకొని పోబోయాడు రావు. అంతలో "డాడీ అయామ్ రెడీ" అంటు పల్లవి మెట్లు దిగుతు "ఓ మాస్టరు నమస్కారము" అంటు వచ్చింది అచ్చం తెలుగు వనితలా. చీర, పూలు, ఎంత అందం అనుకుంటు తలుస్తున్నాడు వసంత్....

"ఓ బేబి అయామ్ సారీ. అర్జంట్ వర్క్ వచ్చి పడింది. ఒ.కే. వసంత్, ఇదిగో టికెట్స్. కారు రెడీగా వున్నది. మీరు వెళ్ళండి" అంటు వేగంగా బయటికి అడుగు వేసాడు రావు.

టికెట్స్ తీసుకొని అలానే నిలుచున్నాడు వసంత్.

"లెట్స్‌గో వసంత్ టైమ్ అవుతుంది" అంటు తను నడిచింది పల్లవి. అమెను అనుసరించాడు వసంత్.....

వసంత్ చూపులను బొంబాయి సౌందర్యాన్ని చూస్తున్నాయి. కాని పల్లవి తలపులన్ని వసంత్‌పైనే ఉన్నాయి. వారి తలపుల వేగంకన్నా కారు ఇంకా వేగంతో పరుగెడుతుంది.

ఉన్నట్లుండి కారు ఒకేసారి ఆగడంతో పల్లవి తృళ్ళిపడి వసంత్ ఒడిలో పడింది.... ఆ సంఘటన వసంత్ క్షణకాలంసేపు చలనరహితుడైనాడు. మళ్లి సరిచేసుకున్నాడే కాని ఆ సంఘటనను తలపోస్తూనే ఉన్నాడు.

సిగ్నల్ ఇవ్వడంతో కారు ఊపుతో కదిలింది. ఆ కుదుపుకు ముందుకు ఒరిగారు. ఆ కుదుపులో పల్లవి పైట ముందుకు పడి ఆమె చేయి వసంత్ చేయ్‌పై పడ్డది. చివ


ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజీ డీప్‌వెల్



- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాధారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుండి అయినా సరే మా మోనోబ్లాకు, జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీాకు నీళ్ళు అందించును

½ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

——— వివరములకు ———

Grams : "NAIDUBROS" Phone Office : 24997 Works : 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalaym Road, (P.B. No. 1053) COIMBATORE-641 002

SALES BRANCHES :–

112, Zeera, Secunderabad - 3.

13/85, Jayachamarajendra Road, Bangalore - 2.

10, Municipal Market Building, Kokkalai, Trichur - 1.

R.K.S. KNITTINGS TIRUPUR

మా ప్రత్యేక తయారింపులు ::

- 100% ఫైన్
- పాయల్ ఫైన్
- జిప్సీ ఫైన్
- మైసన్ ఫైన్
- రాకెట్ ఇంటర్ లాక్

Phone: 22016

R. K. S. Knittings

Regd. No. 342215

43, Cauvery St, TIRUPUR - 638 602.

రకు సరిగ్గా కూర్చుంటు పైట క్రిందకు జారుటతో సిగ్గుతో పైద సవరించుకుంటూ "డ్రైవర్. సరిగ్గా పోనీయ్" అంది పల్లవి.

"అదేంటమ్మా. సినిమాకు టైము అవుతుందని మీరు తొంతరగా నడపమన్నారు కదా"

"పరే, కొంచెం మెల్లగా పోనీయ్" అంటు విసుక్కుని 'ఇది ఒకందుకు మంచిదేలే' అనుకొని అ తలపు వచ్చినందుకు ఆశ్చర్యపోయింది. సినిమా చూస్తున్నంత సేపు వసంత్ మనసులో పల్లవి అందాలు, చలాకీదనం అనుకోకుండ జరిగిన సంఘటనలు తలుస్తున్నాడు. కాని పల్లవి సినిమాలో చూస్తు లీనమైపోయింది. సినిమాలో ఒక సన్నివేశంలో హీరోహీరోయిన్ పాటపాడుతు తన్మయులై ఒకరినొకరు కౌగలించుకొనునప్పుడు ... పల్లవి మైకంలో వసంత్ చేయిని జడిసిపట్టుకున్నది. ఆ సంఘటనకు వసంత్ తేరుకుని ఆమె చేయినుండి తన చేతిని లాక్కున్నాడు. ...

ఆ సంఘటనకు పల్లవి కూడ తెప్పరిల్లుకొని 'సారీ' అని సిగ్గుతో తలను క్రిందికి వంచింది. ఆమె మనసులో అలజడి చెలరేగింది. 'ఎందుకు ఇలా ప్రవర్తిస్తున్నాను.... నా మనస్సు ఎందుకు నామాట వినడంలేదు .. వసంత్ ను చూస్తుంటే, అతని మాటలు వింటుంటే తన హృదయం ఎందుకు పరవశిస్తుంది.... ఎన్నడు లేని ఈ పాత సంఘటనలు తన నెందుకు ఇలా మైమరపిస్తున్నాయి....ఏమిటి ఈ వింత అనుభూతి.... తన మనస్సు ఎందుకు అతని వైపు మొగ్గుతున్నది. ఒకవేళ తను అతన్ని ప్రేమిస్తోందా ... మరి అతను నన్ను కూడ.... ...' అని అనేక విధాల ఆలోచిస్తుంది.... సినిమా ఎలా నడిచిందో....తను ఎలా ఇంటికి చేరిందో తనకే తెలియని విధంగా ఉంది. ఈ వింత ప్రవర్తనకు అబ్బురపడింది. వసంత్ సెలవు తీసు కొని ఇంటికి పల్లవి మాదిరే తలుస్తు యాంత్రికంగా వెళ్లాడు

* * *

"ఒరేయ్ వసంత్! ఏంటిరా ఈనాడు మొద్దు నిద్దర పోతున్నావు. లేరాలే నిద్దర్లో కలవరింతలు పలవరింతలు" అంటు చేయిపట్టి లేపాడు శ్రావణ్.

కళ్ళు నులుపుకుని చూస్తూ వసంత్ "ఒరేయ్ ఏమని కలవరించానురా"

"ఆ( పల్లవి....పల్లవి....రా....రా" అంటు సినిమా హీరోలా యాక్టుచేస్తూ చెప్పాడు వసంత్ కు. "అవును బ్రదర్ పల్లవి ఎవరురా ఓ ఆ అమ్మాయే. యంగ్ లేడీ.... అబ్బా ఏం లక్కురా నీది. అవును .... ఇంత తొందరలో లవ్ లో ఎలా పడ్డావురా?.... పడక ఎలా ఉంటావు అచ్చం హేమమాలినిలా ఉంటే"

"ఆపర నాన్న. అదంతా ఏంలేదు కాని అవునురా ఆమెను చూస్తుంటే నాకెందుకో.... ఏమిటో.... ఏదో లోకంలో విహరించుచున్నట్లు ... తేలిపోతుంటాను.... ఎన్నడు లేనిది ఆమెను చూస్తుంటే ఏమిటో అవుతుంది" అంటు ఉత్సుకతతో ముందుకు జరిగి అడిగాడు వసంత్.

"ఆహా .. ఏమి ఈ విపరీతం. ఇన్నాళ్ళు నేను ఒంటరిగా బొంబాయిలో ఉన్నాను.... ఒక్క ఒక్క .... అహా ఒక్క వనిత కూడ నన్ను వలచలేదే. నిన్నకాక మొన్న వచ్చినాడు .వీడు ఓ ఆలోచిస్తేనే మతిపోతుంది.... ఓ అష్టదిక్పాలకులారా ...ఓ చతుర్భుజారావారా చూసారా ఈ వింత, విన్నారా ఈ సంగతి. వీడు .. వీడు. ప్రేమలో పట్టాడు. అంతేకాదు. పంచరంగుల ప్రేమలో.... ఓ!" అంటు అభినయస్తు గది అంతా తిరుగుతున్నాడు శ్రావణ్.

(సశేషం)